# ప్రసంగి 9వ అధ్యాయము

నీతిమంతులును జ్ఞానులును వారి క్రియలును దేవుని వశమను సంగతిని, స్నేహము చేయుటయైనను
ద్వేషించుటయైనను మనుష్యుల వశమున లేదను సంగతిని, అదియంతయు వారివలన కాదను సంగతిని పూర్తిగా
పరిశీలన చేయుటకై నా మనస్సు నిలిపి నిదానింప బూనుకొంటిని. 2 సంభవించునవి అన్నియు అందరికిని
ఏకరీతిగానే సంభవించును; నీతిమంతులకును దుష్టులకును, మంచివారికిని పవిత్రులకును అపవిత్రులకును
బలులర్పించువారికిని బలులనర్పింపనివారికిని గతియొక్కటే; మంచివారికేలాగుననో పాపాత్ములకును ఆలాగుననే
తటస్థించును; ఒట్టుపెట్టుకొను వారికేలాగుననో ఒట్టుకు భయపడువారికిని ఆలాగుననే జరుగును. 3 అందరికిని
ఒక్కటే గతి సంభవించును, సూర్యుని క్రింద జరుగు వాటన్నిటిలో ఇది బహు దుఃఖకరము. మరియు నరుల
హృదయము చెడుతనముతో నిండియున్నది, వారు బ్రదుకు కాలమంతయు వారి హృదయమందు వెఱ్ఱితనముండును,
తరువాత వారు మృతుల యొద్దకు పోవుదురు ఇదియును దుఃఖకరము. 4 బ్రదికి యుండువారితో కలిసి
మెలసియున్నవారికి ఆశ కలదు; చచ్చిన సింహముకంటె బ్రదికియున్న కుక్క మేలు గదా. 5 బ్రదికి యుండువారు
ఆతము చత్తురని ఎరుగుదురు. అయితే చచ్చినవారు ఏమియు ఎరుగరు; వారి పేరు మరువబడి యున్నది,
వారికిక ఏ లాభమును కలుగదు. 6 వారిక ప్రేమింపరు, పగపెట్టుకొనరు, అసూయపడరు, సూర్యుని క్రింద
జరుగు వాటిలో దేనియందును వారికిక నెప్పటికిని వంతులేదు. 7 నీవు పోయి సంతోషముగా నీ అన్నము
తినుము, ఉల్లాసము మనస్సుతో నీ ద్రాక్షారసము త్రాగుము; ఇదివరకే దేవుడు నీక్రియలను అంగీకరించెను. 8
ఎల్లప్పుడు తెల్లని వస్త్రములు ధరించుకొనుము, నీ తలకు నూనె తక్కువచేయకుము. 9 దేవుడు నీకు దయచేసిన
వ్యర్థమైన నీ ఆయుష్కాలమంతయు నీవు ప్రేమించు నీ భార్యతో సుఖించుము, నీ వ్యర్థమైన ఆయుష్కాలంతమంతయు
సుకించుము, ఈ బ్రదుకునందు నీవు కష్టపడి చేసికొనిన దానియంతటికి అదే నీకు కలుగు భాగము. 10
చేయుటకు నీ చేతికి వచ్చిన యే పనియైనను నీ శక్తిలోపము లేకుండ చేయుము; నీవు పోవు పాతాళమునందు
పనియైనను ఉపాయమైనను ఎలివియైనను జ్ఞానమైనను లేదు. 11 మరియు నేను ఆలోచింపగా సూర్యునిక్రింద
జరుగుచున్నది నాకు తెలియబడెను వడిగలవారు పరుగులో గెలువరు; బలముగలవారు యుద్ధమునందు
విజయమొందరు; జ్ఞానముగలవారికి అన్నము దొరకదు; బుద్ధిమంతులగుట వలన ఐశ్వర్యము కలుగదు;
తెలివిగలవారికి అనుగ్రహము దొరకదు; ఇవియన్నియు అదృష్టవశముచేతనే కాలవశము చేతనే అందరికి
కలుగుచున్నవి. 12 తమకాలము ఎప్పుడు వచ్చునో నరులెరుగరు; చేపలు బాధకరమైన వలయందు చిక్కుబడునట్లు,
పిట్టలు వలలో పట్టుబడునట్లు, అశుభకాలమున హఠాత్తుగా తమకు చేతు కలుగనప్పుడు వారును చిక్కుపడుదురు.
13 మరియు నేను జరుగు దీనిని చూచి యిది జ్ఞానమని తలంచితిని, యిది నా దృష్టికి గొప్పదిగా కనబడెను. 14
ఏమనగా ఒక చిన్న పట్టణముండెను, దానియందు కొద్దిమంది కాపురముండిరి; దానిమీదికి గొప్పరాజు వచ్చి
దాని ముట్టడిచేసి దానియెదుట గొప్ప బురుజులు కట్టించెను; 15 అయితే అందులో జ్ఞానముగల యొక బీదవాడుండి
తన జ్ఞానముచేత ఆ పట్టణమును రక్షించెను, అయినను ఎవరును ఆ బీదవానిని జ్ఞాపకముంచుకొనలేదు. 16

కాగా నేనిట్లను కొంటిని– బలముకంటె జ్ఞానము శ్రేష్ఠమేగాని బీదవారి జ్ఞానము తృణీకరింపబడును, వారి మాటలు
ఎవరును  లక్ష్యము చేయరు. 17 బుద్ధిహీనులలో ఏలువాని కేకలకంటె  మెల్లగా వినబడిన జ్ఞానుల మాటలు
శ్రేష్ఠములు. 18 యుద్ధాయుధములకంటె జ్ఞానము శ్రేష్ఠము, ఒక పాపాత్ముడు అనేకమైన మంచి పనులను చెరుపును.

# Ecclesiastes 9

1 For all this I considered in my heart even to declare all this, that the righteous, and the wise, and their works, are in the hand of God: no man knoweth either love or hatred by all that is before them.

2 All things come alike to all: there is one event to the righteous, and to the wicked; to the good and to the clean, and to the unclean; to him that sacrificeth, and to him that sacrificeth not: as is the good, so is the sinner; and he that sweareth, as he that feareth an oath.

3 This is an evil among all things that are done under the sun, that there is one event unto all: yea, also the heart of the sons of men is full of evil, and madness is in their heart while they live, and after that they go to the dead.

4 For to him that is joined to all the living there is hope: for a living dog is better than a dead lion.

5 For the living know that they shall die: but the dead know not any thing, neither have they any more a reward; for the memory of them is forgotten.

6 Also their love, and their hatred, and their envy, is now perished; neither have they any more a portion for ever in any thing that is done under the sun.

7 Go thy way, eat thy bread with joy, and drink thy wine with a merry heart; for God now accepteth thy works.

8 Let thy garments be always white; and let thy head lack no ointment.

9 Live joyfully with the wife whom thou lovest all the days of the life of thy vanity, which he hath given thee under the sun, all the days of thy vanity: for that is thy portion in this life, and in thy labour which thou takest under the sun.

10 Whatsoever thy hand findeth to do, do it with thy might; for there is no work, nor device, nor knowledge, nor wisdom, in the grave, whither thou goest.

11 I returned, and saw under the sun, that the race is not to the swift, nor the battle to the strong, neither yet bread to the wise, nor yet riches to men of understanding, nor yet favour to men of skill; but time and chance happeneth to them all.

12For man also knoweth not his time: as the fishes that are taken in an evil net, and as the birds that
are caught in the snare; so are the sons of men snared in an evil time, when it falleth suddenly upon
them.

13This wisdom have I seen also under the sun, and it seemed great unto me:

14There was a little city, and few men within it; and there came a great king against it, and besieged it,
and built great bulwarks against it:

15Now there was found in it a poor wise man, and he by his wisdom delivered the city; yet no man
remembered that same poor man.

16Then said I, Wisdom is better than strength: nevertheless the poor man's wisdom is despised, and
his words are not heard.

17The words of wise men are heard in quiet more than the cry of him that ruleth among fools.

18Wisdom is better than weapons of war: but one sinner destroyeth much good.